నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 22 అక్టోబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12
SUNDAY, OCTOBER 22, 2023 | | PAGES






మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## అభివృద్ధికి సహకరించండి..

- నేను స్థానికుడిని.. ఇతరులకు ఖమ్మం ఒక ఆప్షన్ మాత్రమే..
- ఓడినా, గెలిచినా మా కుటుంబం ఖమ్మం వదిలి వెళ్లలేదు
- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- నగరంలో పలు డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనాలు
- 100 కుటుంబాలకు పైగా బీఆర్‌ఎస్‌లో చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి

8

# మంచి మ్యానిఫెస్టో

మధ్య పేజీలో..

రూ.400కే గ్యాస్‌బండ.. పేదోడికి అండ

'కేసీఆర్ బీమా'.. ప్రతిఒక్కరికీ ధీమా

సంక్షేమ పథకాలు.. కేసీఆర్‌తోనే సాధ్యం

బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై ప్రజల హర్షాతిరేకాలు

బీఆర్‌ఎస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో మంచి మ్యానిఫెస్టోగా ప్రజలందరూ అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా రూ.400కే గ్యాస్‌బండపై మహిళలు సంబురపడుతున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదోడి వీపుపై గ్యాస్'బండ' బరువును పెంచుకుంటూ పోయింది. మోయలేని భారంతో ఉన్న పేదప్రజలు సీఎం కేసీఆర్ ప్రకటనతో ఊపిరిపీల్చుకున్నారు. రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ 'కేసీఆర్ బీమా' పేరుతో రూ.5 లక్షల బీమా కల్పిస్తామని హామీ ఇవ్వడం గొప్ప వరంగా భావిస్తున్నారు. ఇది నిరుపేదలకు ధీమా కల్పిస్తుందని పేర్కొంటున్నారు. ఏ గ్రామంలో చూసినా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలపైనే చర్చలు జరుగుతున్నాయి. ఎవరినోట విన్నా అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమనే మాట వినిపిస్తోంది. తెలంగాణలో మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి రావాలని కోరుతున్నారు.

- ఖమ్మం, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/
భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ



### బంగారురోజులు వచ్చాయి..



తెలంగాణలో బంగారురోజులు వచ్చాయి. వంటింటి కష్టాలు తప్పాయి. నేడు దేశం మొత్తంలో భగ్గుమంటున్న గ్యాస్‌బండ ధరలను పట్టించుకోకుండా తెలంగాణ మహిళలకు రూ.400 గ్యాస్ ఇవ్వడం అద్భుత పథకం. గత వారంరోజుల క్రితం రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు ఇతర రాష్ట్రాల మహిళలు తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి పొగుడుతున్నారు. సీఎం కేసీఆర్ పరిపాలన బాగుందని కితాబిచ్చారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, బతుకమ్మ పండుగకు చీరెలతోపాటు మ్యానిఫెస్టోలో అమలుచేస్తామన్న గ్యాస్ ధర, పేద మహిళలకు నెలకు రూ.3 వేల భృతి పథకాలు కూడా మా రాష్ట్రంలో ఉంటే బాగుంటుందని అంటున్నారు. ఇంత గొప్ప నాయకుడు మన తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఉండడం ప్రతి మహిళకు గర్వకారణం. సీఎం కేసీఆర్ చేసేదే చెప్తారు.. చెప్పిందే చేస్తారు. నిజమైన పరిపాలన దక్షత కలిగిన నాయకుడు కేసీఆరే.

*– వలపురెడ్డి రమ, కాకతీయనగర్ గ్రామం, ఇల్లెందు మండలం*

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

డిసెంబర్ 3న కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరడం ఖాయం



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

ప్రభుత్వ పథకాలే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయి

పినపాక, అశ్వాపురం ప్రచారాల్లో విప్ రేగా కాంతారావు

8వ పేజీలో

# నేడు సద్దుల సంబురం

- బతుకమ్మకు వీడ్కోలు పలుకనున్న మహిళలు
- నిమజ్జన ఘాట్‌ల వద్ద ఏర్పాట్లు పూర్తి
- అర్ధరాత్రి వరకు కొనసాగనున్న సంబురాలు

8వ పేజీలో



కొత్తగూడెంలో పూలు అమ్ముతున్న వ్యాపారులు

సద్దుల బతుకమ్మ సంబురానికి మహిళాలోకం సిద్ధమైంది. దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు నేటితో ముగియనున్నాయి. తొమ్మిదిరోజులపాటు తీరొక్కపూలతో బతుకమ్మలను చేసి ఆటలు ఆడి పాటలు పాడారు. రోజుకో ప్రసాదంతో నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించిన భక్తులు చల్లంగా చూడమ్మ బతుకమ్మ తల్లీ అంటూ గౌరమ్మను వేడుకున్నారు. చివరిరోజు ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా అట్టహాసంగా సంబురాలు నిర్వహించేందుకు ఆయా ఘాట్‌ల వద్ద అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. చివరిరోజు సద్దుల బతుకమ్మలకు వీడ్కోలు పలికేందుకు సమాయత్తమయ్యారు. మహిళలంతా ఒకేచోటకు చేరుకొని పెద్దపెద్ద బతుకమ్మలను కూడలి వద్ద ఉంచి ఆటలు ఆడి అనంతరం ఘాట్‌ల వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేయనున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

– కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21

## మరోసారి ఆదరించండి... మరిచిపోలేనంత అభివృద్ధి చేస్తా..

- అభివృద్ధి, సంక్షేమం నాకు రెండు కళ్లు
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం
- మీ వెంటే మేమంతా అంటూ నినదించిన అభిమానులు

వివరాలు 08లో..



పూలుచల్లి ఎమ్మెల్యే వనమాను స్వాగతిస్తున్న పెనగడప గ్రామ మహిళలు